టీబీజీకేఎస్ గెలుపు సింగరేణికి అవసరం

- కార్మికుల హక్కులు, ప్రయోజనాల సాధనకు సంస్థను నిద్రపోనివ్వం
- సింగరేణి అంటే సింహగర్జన.. పోరాట పటిమతో పనిచేద్దాం
- డిపెండెంట్ ఉద్యోగాల కల్పనకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కృషి
- అడ్డంకులెదురైనా ఉద్యోగాలిచ్చారు
- టీబీజీకేఎస్ నాయకులకు ఎమ్మెల్సీ కవిత దిశానిర్దేశం

హైదరాబాద్‌లో టీబీజీకేఎస్ సంఘం నాయకులతో కలిసి మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్, డిసెంబర్ 7 (నమస్తే తెలంగాణ): సింగరేణి సంస్థ పురోగమనానికి టీబీజీకేఎస్ గెలుపు చాలా అవసరమని, సింగరేణి ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరటం ఖాయమని ఆ సంఘం గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. కార్మికుల హక్కులు, ప్రయోజనాల సాధనకు సంస్థను నిద్రపోనివ్వబోమని సింగరేణి అంటే సింహగర్జన అని, అదే స్ఫూర్తితో పనిచేస్తూ సంస్థను కాపాడుకోవాల్సిన అవసరం ఉన్నదని అభిప్రాయపడ్డారు. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల నేపథ్యంలో టీబీజీకేఎస్ సంఘం నాయకులు, ముఖ్య కార్యకర్తలు గురువారం హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ కవిత నివాసంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సాధనలో బొగ్గు గని కార్మికులు ప్రధాన భూమిక పోషించారని, సింగరేణి కార్మికులకు ఉన్న పోరాట స్ఫూర్తి జాతీయ సంఘాలకు లేదని స్పష్టం చేశారు. గనుల్లో కార్మికులు చేస్తున్న కష్టం, చిందిస్తున్న చెమట తెలంగాణలో వెలుగులు నింపుతున్నదని, ఈ క్రమంలో ధైర్యంగా పోరాటం చేయాలని ఆమె దిశానిర్దేశం చేశారు. అధికారం ఉన్నా లేకపోయినా తెలంగాణ కోసం పోరాటం చేసి సాధించామని, ఈ సింగరేణి ఎన్నికల్లో గులాబీ జెండాను ఎగరేస్తామనటంలో ఎలాంటి సందేహం లేదని తేల్చిచెప్పారు. ఎన్నికల్లో ఒక్కొక్కరు ఒక్కో కేసీఆర్‌లా పని చేయాలని పిలుపునిచ్చారు. మ్యానిఫెస్టో కమిటీని ఏర్పాటు చేస్తామని, దాన్ని అతిత్వరలో విడుదల చేస్తామని ప్రకటించారు.

సింగరేణికి జాతీయ సంఘాలు ఏమీ చేయలేదు

ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ వంటి జాతీయ సంఘాలు సింగరేణి హక్కులను ఏనాడూ కాపాడలేదని, భవిష్యత్తులోనూ సంఘాలు సింగరేణి ఎదుగుదల కోసం ఏమీ చేయబోవని కవిత విమర్శించారు. టీబీజీకేఎస్ గుర్తింపు సంఘంగా ఉండగా ఒక్క సమ్మె కూడా చేసే అవసరం లేకుండా అన్ని పనులను సాధించి పెట్టామని తెలిపారు. సింగరేణి అంటే తమకు ప్రాధాన్యం ఉందని, కానీ కాంగ్రెస్ ప్రాధాన్యాల్లో సింగరేణి, ఆ సంస్థ కార్మికులు లేరని తేల్చిచెప్పారు. ఏ అధికారం లేనప్పుడే తెలంగాణ సాధించామని, అలాంటిది కార్మికుల హక్కులు, ప్రయోజనాలు సాధించడానికి సింగరేణి సంస్థ యాజమన్యాన్ని నిద్రపోనివ్వబోమని స్పష్టం చేశారు. తమకు పోరాటాలు కొత్తకాదని, కార్మికుల హక్కులను సాధించే వరకు విశ్రమించబోమని, కార్మికుల పక్షాన ప్రతి నిత్యం నిలబడి ఉంటామని పునరుద్ఘాటించారు.

యువతకు ప్రాధాన్యం

సింగరేణిలో 40 వేల మంది ఉద్యోగులు ఉంటే 21 వేల మంది యువకులే ఉన్నారని కవిత పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సంఘం నాయకత్వ బాధ్యతల్లో యువతకు ప్రాధాన్యం ఇస్తామని, సింగరేణిని నడపటంలో వారిని చోదకశక్తిగా తీర్చిదిద్దుతామని తెలిపారు. అన్ని కమిటీల్లోనూ యువతకు ప్రాధాన్యం ఇస్తామని, మహిళలకు కూడా అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. డిపెండెంట్ ఉద్యోగాల కోసం బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ తీవ్రంగా కృషి చేశారని గుర్తు చేశారు. డిపెండెంట్ ఉద్యోగాల విషయంలో కొంత మంది కోర్టుల్లో కేసులు వేసి ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేసినా, అధికారులు కుదరదని చెప్పినా, కేసీఆర్ నిబంధనలను సవరించి వీలైనంత ఎక్కువ మందికి ఉద్యోగాలు వచ్చేలా చర్యలు చేపట్టారని వివరించారు. కార్మికులు ఆర్థికంగా ఎదిగేలా చేయడమే కాకుండా ఆత్మగౌరవం ఇవ్వాలనే ఆలోచనతో అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. సంస్థ పనితీరును మెరుగుపర్చడానికి, కార్మికుల సంక్షేమానికి కేసీఆర్ చేసిన మంచిపనులను కార్మికులకు సరిగ్గా వివరిస్తే టీబీజీకేఎస్‌కు ఎదురుండదని పేర్కొన్నారు.

- ఉత్తమ రైతు అవార్డు అందుకున్న రామచంద్రారెడ్డి

కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాల్‌రావుపేటకు చెందిన రామచంద్రారెడ్డి జాతీయ స్థాయి ఉత్తమ రైతు అవార్డు అందుకున్నారు. 2023 సంవత్సరానికి గాను భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి, కృషి జాగరణ్ సంస్థలు రామచంద్రారెడ్డిని ఉత్తమ రైతుగా ఎంపిక చేయగా బుధవారం రాత్రి ఢిల్లీలో నిర్వహించిన జాతీయ మేళాలో కేరళ మాజీ గవర్నర్ సదాశివం, మహేంద్ర గ్రూప్స్ అధినేత రాజమహేంద్ర చేతుల మీదుగా ఆయన ఈ అవార్డు అందుకున్నారు.

- చొప్పదండి (రామడుగు)

ఇండియా కూటమివి
స్నాక్స్ సమావేశాలే!

- జేడీయూ ఎంపీ పింటు వ్యంగ్యాస్త్రాలు

పాట్నా, డిసెంబర్ 7: ఇండియా కూటమి సమావేశాలపై జేడీయూ ఎంపీ సునీల్‌కుమార్ పింటు వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఆ కూటమిలోని పార్టీల్లో ఐక్యత లేదని ఎద్దేవా చేశారు. సీట్ల పంపిణీ విషయంలో పార్టీల మధ్య అవగాహన రానంతవరకూ అది కేవలం స్నాక్స్ సమావేశమేనని చురకలంటించారు. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ఇండియా కూటమి సమావేశం వాయిదాపడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పింటు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇండియా కూటమిలో విభజనలు లేవని చెప్పారు. అయినప్పటికీ కూటమికి నష్టం వాటిల్లకుండా చూడాల్సిన బాధ్యత కాంగ్రెస్‌దేనని అన్నారు. నితీశ్‌కుమార్, అఖిలేశ్‌యాదవ్, మమతాబెనర్జీ అడుగుతున్నట్టు ఎవరి నాయకత్వంలో 2024 లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేస్తారో నిర్ణయించాలని సూచించారు. కేవలం సమోసాలు, చాయ్ తాగేందుకు ఢిల్లీ వచ్చే సమయం ప్రాంతీయ పార్టీల నేతలకు లేదని, వారి పనుల్లో వారు బిజీగా ఉన్నారని తెలిపారు.

వారణాసిలో ఏపీకి చెందిన
కుటుంబం ఆత్మహత్య

న్యూఢిల్లీ: ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో నలుగురు తెలుగువారు మరణించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మృతులు తల్లి, తండ్రి, ఇద్దరు కుమారులు ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆత్మహత్య చేసుకున్నారు. వీరు ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి జిల్లా, మండపేటకు చెందినవారు. వీరు డిసెంబరు 3న వారణాసిలోని ఓ ఆశ్రమానికి వెళ్లారు. గురువారం ఉదయం వీరు ఇక్కడి నుంచి వెళ్లిపోవలసి ఉంది. కానీ వీరు తమ గది నుంచి బయటకు రాకపోవడంతో, ఆశ్రమ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసుల సమక్షంలో గది తలుపులను తెరచి చూడగా వీరంతా మరణించి కనిపించారు. వీరివద్ద కనిపించిన సూసైడ్ నోట్ ప్రకారం, ఆంధ్ర ప్రదేశ్‌లో పని చేస్తున్న భర్తకు తన కార్యాలయంలో పని చేస్తున్న మరొకరితో ఆర్థికపరమైన వివాదం ఉంది. ఈ సూసైడ్ నోట్‌ను తెలుగులో రాశారు.

విదేశీ జైళ్లలో 9,500 మంది
భారతీయ ఖైదీలు

న్యూఢిల్లీ: విదేశాల్లో, విదేశీ జైళ్లలో ఉంటున్న భారతీయుల భద్రత, సంక్షేమం, రక్షణలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని కేంద్ర హోం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి వీ మురళీధరన్ గురువారం రాజ్యసభకు తెలిపారు. విదేశీ జైళ్లలో 9,521 మంది భారతీయులు ఉన్నారని, వీరిలో 5,750 మంది గల్ఫ్ దేశాల కారాగారాల్లో ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎంపీ మల్లికార్జున ఖర్గే అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఈ వివరాలను వెల్లడించారు.

దేశం	భారత ఖైదీలు
సౌదీ అరేబియా	2,200
యూఏఈ	2,143
ఖతార్	752
బహ్రెయిన్	110
కువైట్	410
ఒమన్	135
బ్రిటన్	278
అమెరికా	170
పాకిస్థాన్	308
నేపాల్	1,227
మలేసియా	309
చైనా	180
ఇటలీ	165

వనపర్తి జిల్లా అమరచింత మండలంలోని ధర్మాపూర్‌లో పూర్తిగా కాలిపోయిన ఆటో

బీఆర్ఎస్ నేతల వాహనాలకు నిప్పు

అమరచింత, డిసెంబర్ 7: బీఆర్ఎస్ నేతల వాహనాలకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టారు. వివరాల్లోకి వెళ్తే.. వనపర్తి జిల్లా అమరచింత మండలంలోని ధర్మాపూర్‌లో బీఆర్ఎస్ నేతలు హరిజన గోపి, హరిజన సోమన్నల రెండు ఆటోలు, స్కూటీని బుధవారం అర్ధరాత్రి తమ ఇంటి ముందు నిలిపారు. వాటిని గుర్తుతెలియని వ్యక్తులు గ్రామ శివారులోకి తీసుకెళ్లి పెట్రోల్ పోసి నిప్పంటించారు. దీంతో వాహనాలు పూర్తిగా కాలిపోయాయి. గురువారం ఉదయం గమనించిన బాధితులు లబోదిబోమని విలపించారు. విషయం తెలుసుకున్న ఆత్మకూరు సీఐ రత్నం సిబ్బందితో కలిసి గ్రామానికి వెళ్లి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి క్లూస్ టీంతో దర్యాప్తు జరిపిస్తామని సీఐ తెలిపారు.

రోజూ 18 వరకట్న మరణాలు

- అత్యధికంగా ఉత్తరప్రదేశ్‌లో ఆరు..
- తర్వాతి స్థానంలో బీహార్, మధ్యప్రదేశ్
- తెలంగాణలో తక్కువగా కేసులు
- ఫలించిన ఉమెన్ సేఫ్టీ వింగ్ చర్యలు

హైదరాబాద్, డిసెంబర్ 7 (నమస్తే తెలంగాణ): దేశవ్యాప్తంగా రోజుకూ సుమారు 18 వరకట్న మరణాలు సంభవిస్తున్నాయని ఎన్సీఆర్బీ నివేదిక వెల్లడించింది. ఈ మరణాలు ఉత్తరప్రదేశ్‌లో ఎక్కువగా ఉన్నట్టు తెలిపింది. ఈ ఏడాది దేశవ్యాప్తంగా 6,516 వరకట్న మరణాలు సంభవించగా, వీటిల్లో యూపీ, ఎంపీ, బీహార్ రాష్ట్రాలు ముందున్నాయి. వీటిలో అత్తింటి నుంచి, భర్త నుంచి వేధింపులే అధికంగా ఉన్నాయి. తెలంగాణలో ఈ ఏడాది 137 మరణాలు మాత్రమే నమోదయ్యాయని ఎన్సీఆర్బీ తెలిపింది. తెలంగాణలో మహిళా భద్రత కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉమెన్ సేఫ్టీ వింగ్ సత్ఫలితాలను ఇస్తున్నది. తెలంగాణవ్యాప్తంగా ఉన్న భరోసా కేంద్రాలు, షీటీమ్స్‌కు వరకట్న వేధింపులపై వచ్చిన ఫిర్యాదులను సేఫ్టీ వింగ్ చాకచక్యంగా వ్యవహరిస్తూ సమస్యలను పరిష్కరిస్తున్నది. మహిళలను ఇబ్బందులకు గురి చేస్తున్న వారికి కఠిన శిక్షలు విధిస్తుండటం.. కటకటాల వెనక్కి పంపుతుండటంతో క్రమంగా నేరాలు తగ్గుముఖం పట్టాయి. పని ప్రదేశంలో మహిళలను వేధించేవారికి మూకుతాడు వేసేందుకు 'సాహస్' అనే విభాగాన్ని తీసుకొచ్చింది. లైంగిక వేధింపులు అత్యధికంగా జరుగుతున్న రాష్ట్రాల్లో ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, కేరళ, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ ముందు వరుసలో ఉన్నాయి. వీటితో పాటుగా లైంగికదాడులు సైతం దేశవ్యాప్తంగా భారీగా పెరిగిపోయాయి. రాజస్థాన్‌లో 5,399 కేసులు.. ఉత్తరప్రదేశ్‌లో 3690, మధ్యప్రదేశ్‌లో 3029, మహారాష్ట్రలో 2904, హర్యానాలో 1787, ఒడిశాలో 1464, జార్ఖండ్‌లో 1298, ఛత్తీస్‌గఢ్‌లో 1246 లైంగికదాడుల కేసులు నమోదయ్యాయి. లైంగికదాడులు తక్కువగా నమోదైన రాష్ట్రాల సరసన తెలంగాణ (814) నిలిచింది.

వరకట్న మరణాలు

రాష్ట్రం	కేసులు (రోజుకు 6)
ఉత్తరప్రదేశ్	2,142
బీహార్	1,057
మధ్యప్రదేశ్	520
రాజస్థాన్	451
వెస్ట్‌బెంగాల్	427
ఒడిశా	263
హర్యానా	234
తెలంగాణ	137
మొత్తం	6,516

లైంగిక వేధింపుల కేసులు

రాష్ట్రం	కేసులు	పని ప్రదేశాల్లో
ఉత్తరప్రదేశ్	4,533	6
మహారాష్ట్ర	2,947	46
కేరళ	1,548	83
మధ్యప్రదేశ్	1,445	46
ఆంధ్రప్రదేశ్	1,265	37
తెలంగాణ	685	11

రెవెన్యూ గ్రామంగా అక్కంపేట

- ఇంద్రవెల్లిలో అమరుల స్మృతివనానికి స్థలం
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

హైదరాబాద్, డిసెంబర్ 7 (నమస్తే తెలంగాణ): హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని ప్రొఫెసర్ జయశంకర్ స్వగ్రామం అక్కంపేటను రెవెన్యూ గ్రామంగా మార్చుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. అక్కంపేట ప్రస్తుతం పెద్దాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్నది. ఇదిలా ఉండగా, ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం ఇంద్రవెల్లి (బి) గ్రామంలోని అమరవీరుల స్తూపం సుందరీకరణ, స్మృతి వనం అభివృద్ధికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఇందుకోసం ఒక ఎకరం భూమిని కేటాయిస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నది.

ఏడు కోట్లు చెల్లించాల్సిందే

మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి ఆర్టీసీ నోటీసులు

నిజామాబాద్, డిసెంబర్ 7: ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి టీఎస్ఆర్టీసీ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఒప్పందాన్ని ఉల్లంఘించినందుకు రూ.7 కోట్లు చెల్లించాలని నోటీసుల్లో పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లోని ఆర్టీసీ స్థలాన్ని జీవన్‌రెడ్డి లీజుకు తీసుకొని పెద్ద షాపింగ్ మాల్ నిర్మించారు. కొంతకాలంగా దానికి అద్దె చెల్లించడం లేదని ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్టీసీ చర్యలకు ఉపక్రమించింది. ఈ మాల్‌కు విద్యుత్తు బిల్లులను సైతం చెల్లించడం లేదని ఆ శాఖ అధికారులు కూడా చర్యలు తీసుకున్నారు. వెంటనే విద్యుత్తు సరఫరాను నిలిపివేశారు.

రేపటి నుంచి మహిళలకు బస్సు ఫ్రీ

- రాష్ట్ర క్యాబినెట్ తొలి సమావేశంలో నిర్ణయం
- మార్గదర్శకాలపై అధికారులతో నేడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భేటీ
- ఆధార్‌కార్డు ప్రామాణికం.. జీరో టికెట్ జారీ
- ఇప్పటికే కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో అధికారుల అధ్యయనం

హైదరాబాద్, డిసెంబర్ 7 (నమస్తే తెలంగాణ): మహిళలకు టీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తూ రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నది. శనివారం నుంచి ఈ సదుపాయం అందుబాటులోకి రానున్నది. బస్సుల్లో ఆధార్ కార్డును చూపించి మహిళలు ఉచితంగా ప్రయాణం చేయవచ్చు. శుక్రవారం సంబంధిత శాఖ అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించే సమావేశానంతరం తుది మార్గదర్శకాలు ఖరారు కానున్నాయి. ఈ పథకం అమలుపై మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న తమిళనాడు, కర్ణాటకలో టీఎస్ఆర్టీసీ ఐదుగురు అధికారుల బృందం పర్యటించింది. ఆ రాష్ట్రాల్లో ఉచిత ప్రయాణం ఏయే క్యాటగిరీ బస్సుల్లో అమలు చేస్తే ఎంత భారం పడనున్నదనే దానిపై అధ్యయనం చేసింది. కర్ణాటకలో ఈ పథకం కోసం ఎంత ఖర్చు అవుతున్నది? దాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎలా సర్దుబాటు చేస్తున్నది? వంటి విషయాలను పరిశీలించి నివేదికను సిద్ధం చేసినట్టు సమాచారం. ఆ నివేదికను సీఎంకు శుక్రవారం అందజేసే అవకాశం ఉన్నదని అధికారులు తెలిపారు.

ఏటా 3-4 వేల కోట్ల భారం

తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మహిళలకు ఉచిత ప్రయాణం హామీ ఇచ్చింది. దీన్నిబట్టి కర్ణాటక మాడల్‌నే ఇక్కడా అమలు చేయాల్సి ఉన్నది. కర్ణాటక తరహాలో పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఈ పథకాన్ని అమలు చేస్తే ఏడాదికి రూ.2,200 కోట్లు, పల్లెవెలుగు బస్సులకే పరిమితం చేస్తే ఏటా రూ.750 కోట్లు అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే ఎన్నికల సమయంలో రాష్ట్రంలోని అన్ని బస్సుల్లో అమలు చేస్తామని చెప్పడంతో ఈ ఖర్చు రూ.3 వేల కోట్ల నుంచి రూ.4 వేల కోట్ల వరకు ఖర్చయ్యే అవకాశం ఉన్నదని అధికారులు భావిస్తున్నారు. మహిళలకు ఉచిత ప్రయాణ పథకం అమలు చేయటం వల్ల ఆ రూపంలో ఆర్టీసీ కోల్పోయే టికెట్ ఆదాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం రీయింబర్స్ చేయాల్సి ఉంటుంది. ఎక్స్‌ప్రెస్ బస్సుల వరకు ఈ పథకాన్ని అమలు చేస్తే ప్రతి నెల ప్రభుత్వం ఆర్టీసీకి రూ.450 కోట్లు ఇవ్వాల్సి ఉంటుంది.

తమిళనాడులో పింక్ బస్సులు

ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని దక్షిణాదిలో తొలుత తమిళనాడు ప్రారంభించింది. అయితే కేవలం నగర, పట్టణ ప్రాంతాల్లో తిరిగే సిటీ ఆర్డినరీ బస్సుల్లోనే ఈ వెసులుబాటు కల్పించింది. ఇందుకోసం ప్రత్యేకంగా గులాబీ రంగులో ఉండే బస్సులను అందుబాటులోకి తెచ్చింది. ఈ రంగు బస్సుల్లోనే మహిళలకు ఉచిత ప్రయాణం అందుబాటులో ఉంటుంది.

జీరో టికెట్ అమలు

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అక్కడ కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఉచిత ప్రయాణం హామీ ఇచ్చి, అధికారంలోకి రాగానే అమల్లోకి తీసుకొచ్చింది. అక్కడ రాష్ట్రవ్యాప్తంగా ఎక్స్‌ప్రెస్, ఆర్డినరీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించారు. ప్రస్తుతం అక్కడ మహిళలకు జీరో టికెట్ విధానాన్ని అమలు చేస్తున్నారు. అంటే.. రూ.సున్నా ఉండే జీరో టికెట్‌ను జారీ చేస్తున్నారు. దీని ద్వారా ఎంతమంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించారన్నది లెక్కిస్తారు. అలా రోజుకు ఎన్ని టికెట్లు జారీ అయ్యాయో నమోదు చేసి నెలవారీగా లెక్కిస్తారు. ఇక్కడ అదే పద్ధతిని అమలుచేసే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్టు సమాచారం. ఇందుకోసం ప్రస్తుతం టికెట్ మిషన్లలో ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించాల్సి ఉంటుందని, దాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసేందుకు కనీసం రెండు వారాల సమయం పట్టే అవకాశం ఉన్నదని ఆర్టీసీ అధికారులు వెల్లడించారు.

ఖతార్ మరణ శిక్ష కేసు బాధితులతో
భారత రాయబారి భేటీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 7: గూఢచర్యానికి పాల్పడ్డారన్న కేసులో ఖతార్‌లో మరణశిక్ష ఎదుర్కొంటున్న 8 మంది భారత నేవీ మాజీ అధికారులతో భారత రాయబారి భేటీ అయ్యారు. ఈ కేసులో వారిని మరణశిక్ష నుంచి బయటపడేసేందుకు భారత్ నుంచి చట్టపరమైన సాయం అందుతున్నదని, భారత రాయబారి డిసెంబర్ 3న వారిని కలుసుకొని మాట్లాడారని భారత విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చి తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, 'మరణశిక్షకు గురైన నేవీ మాజీ అధికారులను కాపాడేందుకు భారత్ అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నది. మేమంతా ఈ అంశాన్ని నిశితంగా పరిశీలిస్తున్నాం. జైల్లో ఉన్న 8 మంది నిందితులను ఖతార్‌లో భారత రాయబారి కలుసుకొని మాట్లాడారు. రాయబార కార్యాలయం నుంచి వారికి అన్నివిధాలా సహాయం అందుతుంది'అని చెప్పారు. గూఢచర్యం కేసులో అక్టోబర్ 26న ఖతార్ కోర్టు 8 మంది మాజీ నేవీ సిబ్బందికి మరణశిక్ష విధించింది.

పురపాలక సంఘ కార్యాలయము తాండూరు, వికారాబాద్ జిల్లా

NIT No. E1/Tenders/07/2023 ఇ-ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండరు ప్రకటన తేది: 06-12-2023

పని పేరు: సిటీజన్ వార్డర్, నేమ్ బోర్డులు ఏర్పాటు చేయుట మరియు MSB భవన మరమ్మత్తులు చేయు (4) పనులు **అంచనా మొత్తం** రూ: 30.00 లక్షలు, బిడ్ల స్వీకరణకు ప్రారంభ తేది & సమయం 07-12-2023, ఉదయం 11:30 గంటలకు బిడ్ల స్వీకరణకు చివరి తేది & సమయం 21-12-2023 సాయంత్రం 04:30 గంటలకు. తదుపరి వివరాల కోసం అధికారి పేరు చిరునామా, తాండూరు పురపాలక సంఘం, శ్రీ అహ్మద్ షఫీయుల్లా, కమీషనర్, మొబైల్ నెం. 9849905909, శ్రీ భాజా హుస్సేన్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మొబైల్ నెం. 8074300556 మరియు ఇ-ప్రొక్యూర్‌మెంట్ @ http://tender.telangana.gov.inలో చూడవచ్చును.

DIPR RO.No. 8469-PP/CL/ADVT/1/2023-24, Dt: 07-12-2023 సం/- కమీషనర్, పురపాలక సంఘం, తాండూరు

తెలంగాణ ప్రభుత్వం

O/o. జిల్లా పంచాయతీ రాజ్ ఇంజినీర్, (PIU) సిద్దిపేట

సంక్షిప్త టెండరు ప్రకటన

సంక్షిప్త టెండరు ప్రకటన నం. 08/DB2/AEE/TENDERS/2023-24 తేది: 07-12-2023

సిద్దిపేట, DPRE(PIU)లో సివిల్ పనులు (150) నిర్మాణం కొరకు దిగువ సంతకందారుచే టెండర్లు కోరబడుతున్నవి. **మొత్తం ECV: రూ. 1412.88 లక్షలు.** దరఖాస్తుల స్వీకరణ & టెండరు షెడ్యూళ్ళ జారీ: 11-12-2023, దరఖాస్తుల స్వీకరణ కొరకు చివరి తేది & టెండరు షెడ్యూళ్ళ జారీ: 16-12-2023న సా. 5.00గం.వరకు. టెండర్ల స్వీకరణ: 18-12-2023న మ. 3.00గం.వరకు. టెండర్లు తెరుచుట: 18-12-2023న మ. 3.30గం.వరకు. తదుపరి వివరాలను దిగువ సంతకందారు నుండి పొందవచ్చును.

DIPR RO.No. 2204-DP/CL/ADVT/1/2023-24, Dt: 07-12-2023 సం/- జిల్లా పంచాయతీ రాజ్ ఇంజినీర్, PIU సిద్దిపేట

ఫోర్టిఫైడ్ రైస్ వినియోగం పెంపే లక్ష్యం

హైదరాబాద్ సిటీబ్యూరో, డిసెంబర్ 7(నమస్తే తెలంగాణ): దేశ ప్రజల్లో అత్యధిక మందిలో రక్తహీనత నియంత్రణకు ఫోర్టిఫైడ్ రైస్ వినియోగం పెంచడమే లక్ష్యంగా జాతీయ పోషకాహార సంస్థ (ఎన్ఐఎన్) ప్రత్యేక దృష్టి సారించింది. ఈ మేరకు అధ్యయనం చేసినట్టు ఎన్ఐఎన్ పేర్కొన్నది. దీనికోసం కేంద్రం విధివిధానాలను రూపొందిస్తుంది. ప్రజలకు ఆరోగ్యాన్ని అందించడమే లక్ష్యంగా కేంద్రం ఈ నూతన విధానాన్ని అమలు చేస్తున్నది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఐరన్ సప్లిమెంట్లు పంపిణీ చేస్తుండగా, ఫోర్టిఫైడ్ రైస్ వినియోగం కూడా పెంచాలని ఎన్ఐఎన్ లక్ష్యంగా పెట్టుకున్నది. ఫోర్టిఫైడ్ రైస్‌పై దేశవ్యాప్తంగా పలు అనుమానాలు ఉన్నాయి. పరిమితికి మించి వినియోగించే ఈ తరహా ఆహారం ఇతర అనారోగ్య సమస్యలకు కారణమవుతుందని భావిస్తున్నారు. ఐరన్ సమృద్ధిగా ఉండే ఫోర్టిఫైడ్ రైస్ వినియోగాన్ని పెంచి రక్తహీనతను తగ్గించడానికి దీని ఆవశ్యకత ఉందని ఎన్ఐఎన్ పరిశోధకులు వెల్లడించారు.

భారీగా ఐపీఎస్‌ల మార్పు?

- రేవంత్ ప్రభుత్వంలో తొలివేటు వారిపైనే
- ఇప్పటికే లిస్టు సిద్ధం చేసినట్టు సమాచారం
- ఎస్సై నుంచి డీఎస్పీ వరకూ స్థానచలనం
- అనతికాలంలోనే పోలీసుశాఖలో భారీమార్పు?

హైదరాబాద్, డిసెంబర్ 7 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ కొత్త ప్రభుత్వంలో ఈసారి ఐపీఎస్‌లలో భారీగా మార్పులు ఉండనున్నట్టు తెలుస్తున్నది. ఎన్నికల ప్రచారం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేత జగ్గారెడ్డి ఓ టీవీ డిబేట్‌లో మాట్లాడుతూ.. 'గతంనుంచి కాంగ్రెస్ పార్టీ వారిని ఇబ్బందిపెట్టిన ఐపీఎస్, ఐఏఎస్‌ల లిస్టు మా పార్టీ దగ్గర, మా పీసీసీ అధ్యక్షుడు (రేవంత్‌డ్డి) దగ్గర ఉన్నది. అధికారంలోకి రాగానే ఎవ్వరినీ వదలం' అని బహిరంగంగా హెచ్చరించారు. 'ఇకనైనా తెలివి తెచ్చుకోండి' అంటూ మందలించారు. 'అధికారంలోకి వచ్చిన తర్వాత ఐపీఎస్‌లను, ఐఏఎస్‌లను బెదిరించుకొనే హక్కు కూడా లేదా' అంటూ జగ్గారెడ్డి జర్నలిస్టులను ఎదురు ప్రశ్నించారు. డీఎస్పీల నుంచి సీఐలు, ఎస్సైల వరకూ అందర్నీ మార్చేస్తామని పరోక్షంగా చెప్పారు. ఏకపక్షంగా వ్యవహరిస్తున్న ఐపీఎస్‌లపై తాము అధికారంలోకి వచ్చిన వెంటనే చర్యలు తీసుకుంటామని నాడు పీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్‌రెడ్డి పలు మార్లు బహిరంగంగా వ్యాఖ్యానించారు.

వారికి పోస్టింగ్ ఎక్కడ?

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల సంఘం తెలంగాణలో మొత్తం 20 మంది అధికారులను బదిలీ చేసింది. వారిలో 13 మంది పోలీసు ఉన్నతాధికారులున్నారు. హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్ పోలీస్ కమిషనర్లు సీవీ ఆనంద్, రంగనాథ్, సత్యనారాయణకు నేటికీ ఎలాంటి పోస్టింగ్ లేదు. ఎన్నికలు సజావుగా జరిగినా, ఎన్నికల కోడ్ ముగిసినా వారి పోస్టింగ్‌లపై నేటికీ సందిగ్ధత నెలకొన్నట్టు పోలీసు వర్గాల్లో చర్చలు మ